## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే బీఎల్ఆర్


విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 31: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. దశరథ మెమోరియల్ ఆధ్వర్యంలో పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని శ్రీసాయి టెక్నోస్కూల్‌లో డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల విజేతలకు ఎమ్మెల్యే బీఎల్ఆర్ మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ట్రస్ట్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కందాల శ్రీనివాసాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

• మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


రామారావు కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జనవరి 31: కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అడవిదేవులపల్లి మండలం చిట్యాల సర్పంచ్ బొమ్మరబోయిన నాగేంద్రమ్మ భర్త రామారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో, దామరచర్ల మండల కేంద్రానికి చెందిన బైరం నరేశ్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందారు. వారికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కులను కుటుంబ సభ్యులకు స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఆయన వెంట జిల్లా రైతుబంధు సమితి మా జీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, నాయకులు మట్టపల్లి సైదులు యాదవ్, ఎండీ.ఖాదర్ పాల్గొన్నారు.

### పద్మశాలీ క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలీ సంఘం కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం స్థానిక శ్రీలక్ష్మీకల్యాణ మండపంలో బుధవారం జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నల్లగొండ, సూ ర్యాపేట జిల్లాల అధ్యక్షులు పొట్టబత్తిని సత్యనారాయణ, బొడ్డు గోవిందరావు, జిల్లా ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశం, రమేశ్ పాల్గొన్నారు.

### పలు మృతదేహాలకు నివాళి

పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు జనార్దన్‌శర్మ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జనార్దన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

• మిర్యాలగూడ రూరల్ : వెంకటాద్రిపాలెం సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి మేనమామ పల్లె పేరెడ్డి గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పేరెడ్డి మృతదేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ శాసనసభ్యుడు తిప్పన విజయసింహారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, మిర్యాలగూడ కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి : డీఏఓ శ్రవణ్‌కుమార్


ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

నార్కట్‌పల్లి, జనవరి 31: యాసంగి పంటకు సరిపడా యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉండాలని డీఏఓ పి. శ్రవణ్‌కుమార్ అధీకృత డీలర్లకు సూచించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఎరువుల విక్రయ కేంద్రాల గోదాంలలో నిల్వలను పరిశీలించారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో పండించే పంటల వివరాలను వ్యవసాయాధికారులకు తెలియపరిచి నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏఓ గిరిప్రసాద్ ఉన్నారు.

## అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు లాభదాయకం


రైతులకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

• కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసరావు

డిండి, జనవరి 31 : అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు లాభదాయకమని కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీనివాసరావు, చంద్ర శేఖర్ అన్నారు. మండలంలోని ఎర్రగుంటపల్లిలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానంపై వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పత్తి సాగులో ఎరువుల వినియోగం, హార్మోన్ల పిచికారీ విధానం గురించి వివరించారు. పత్తి కట్టె పొలంలో కలియదున్నడం వల్ల కలిగే ఉపయోగాల గురించి తెలిపారు. పత్తి పంట తర్వాత అపరాలు సాగు చేస్తే భూమి సారవంతం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ నాగేశ్వర్‌రావు, ప్రొఫెషనల్స్ చక్రవర్తి, వీరభద్రుడు, సర్పంచ్ రాణి, రైతులు విష్ణువర్ధన్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా అభివృద్ధి

• నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : అఖిల పక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జనవరి 31 : నకిరేకల్ పట్టణాన్ని రాజకీయాలతీతంగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ శకుంతల ఫంక్షన్ హాల్‌లో బుధవారం పట్టణ అభివృద్ధిపై మున్సిపల్ కమిషనర్ బాలాజీ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. ఎన్ని నిధులైనా వెనుకాడేది లేదని, నాణ్యతలో ఏమాత్రం రాజీపడబోమని తేల్చి చెప్పారు. పలు పార్టీల, పట్టణ ప్రముఖుల నుంచి వచ్చిన సలహాలను స్వీకరించి ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. పార్టీల ప్రతినిదులు మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీల సమస్యలు, ట్రాఫిక్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, పీఆర్ఏఈ గౌతమ్ రాజ్, ఆయా పార్టీల ప్రతినిధులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కొండ జానయ్య, గాజుల సుకన్య, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, వంటె పాక వెంకటేశ్వర్లు, చెట్టిపల్లి కాశీ రాం, యాతాకుల అంజయ్య, పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కట్టంగూర్: మండలంలోని ముత్యాలమ్మగూడెం జీపీ పరిధిలోని సవుళ్లగూడెంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం శంకుస్థాపన చేశారు కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, స్థానిక సర్పంచ్ సుంకనబోయిన వెంకన్న, మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, ఉప సర్పంచ్ నిమ్మనగోటి లింగస్వామి, ఎంపీటీసీ హరికృష్ణ,పాల్గొన్నారు.

### గోపలాయపల్లిలో పంచాయతీ భవనం ప్రారంభం

నార్కట్‌పల్లి : గోపలాయపల్లి పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచులు కార్యదర్శులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. అనంతరం సర్పంచ్ గోసుల భద్రాచలం, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, బత్తుల ఊషయ్య, సట్టు సత్తయ్య, దార యాదయ్య పాల్గొన్నారు.

### డిండి పశువుల సంత వేలం

డిండి, జనవరి 31: మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న పశువుల సంతకు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏడాది కాలానికి వేలం నిర్వహించారు. వేలంలో మొత్తం 21మంది పాల్గొనగా దూదిమెట్ల వెంకటేశ్ రూ. 6లక్షలు పాడి కాంట్రాక్టు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మా కాశన్న, ఎంపీఓ సన్నీఅబ్రహీం, పంచాయతీ కార్యదర్శి జంగయ్య పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 31 :రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మిర్యాలగూడ రోడ్డు, షంస్‌నగర్, రహమత్ నగర్, మదీనా కాలనీ, భారత్ గ్యాస్, మహిళా ప్రాగణం, రామ్‌నగర్, పద్మావతి కాలనీ, క్రాంతి నగర్, ప్రకాశం బజారు, మాన్యం చెల్క తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

### కృష్ణమానస కాలనీలో చోరీ

మిర్యాలగూడ రూరల్, జనవరి 31 : పట్టణంలోని కృష్ణమానస కాలనీలోని ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రూరల్ ఎస్ఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో నివాసం ఉంటున్న తూడి వెంకట్ డ్డి తమ సమీప బంధువు మృతి చెందడంతో రెండ్రోజుల క్రితం ఇంటికి తాళం వేసి నకిరేకల్‌కు వెళ్లారు. బుధవారం ఉదయం ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండడంతో చోరీ జరిగిందని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బీరువాలో దాచిన రూ.4 వే లు, 5 గ్రాముల బంగారు ఆభరణం ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### 2న సీఈ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి

నిడమనూరు, జనవరి 31: సాగర్ సీఈ కార్యాలయం ఎదుట శుక్రవారం నిర్వహించనున్న ధర్నా జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేశ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధర్నాకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### పంచాయతీ రికార్డులను స్వాధీనం

త్రిపురారం, జనవరి 31: మండలంలోని నీలాయిగూడెం, పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులను డీఎల్‌పీఓ ప్రతాప్‌నాయక్ బుధవారంస్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా నారబత్తుల అనంతచారి అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

### బాలికలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి : ఎంపీపీ

మర్రిగూడ,జనవరి 31:బాలికలు అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఐసీడీఎస్ అధికారులు బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.వి ద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్య,హెచ్‌ఎం ఆంజనేయులు, సీడీపీఓ లావణ్యకుమారి, సూపర్‌వైజర్లు యశోద, పద్మ, పాల్గొన్నారు.

### రోడ్డు భద్రతా వారోత్సవాల ర్యాలీ

నందికొండ, జనవరి 31: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నందికొండలో హిల్‌కాలనీ నుంచి పైలాన్ కాలనీ వరకు హెల్మెట్లు ధరించి వాహనాలపైన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు రోడ్డు భద్రతలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ బీసన్న అవగాహన కల్పించారు.

## పంచాయతీ భవన శిలా ఫలకాల ధ్వంసం

• రెచ్చిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు • సందర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్


నిడమనూరు: ధ్వంసమైన శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నిడమనూరు, జనవరి 31 : మండలంలోని పార్వతీపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవనం శిలాఫలకాన్ని బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలు ధ్వంసం చేశారు. కొత్త పంచాయతీ కావడంతో గత ప్రభుత్వం భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేసింది. సర్పంచుల పదవీ కాలం ఫిబ్రవరి 1న ముగియనుండటంతో భవనం ప్రారంభోత్సవానికి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. భవనం పనులు జరుగుతుండగా కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్తలు శాఖాపురం గ్రామానికి చెందిన వేములపల్లి వెంకట్‌రావు, కుంభం విజయ్, పార్వతీపురం గ్రామానికి చెందిన మద్దిపూడి రాంబాబు, కంచి శ్రీను అక్కడికి చేరుకుని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని ఆహ్వానించలేదంటూ శిలాఫలకాన్ని పోలీసుల సమక్షంలోనే ధ్వంసం చేశారు. భవనాన్ని ప్రారంభిస్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు వార్డు సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఘటన పై ఆరా తీశారు. పార్వతీపురం సర్పంచ్ వంక బ్రహ్మన్నతో కలిసి నిడమనూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావుకు ఘటన తీరును వివరించిన అనంతరం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

• మిర్యాలగూడ రూరల్ : మండలంలోని చింతపల్లి గ్రామంలో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఎంపీపీ నూకల సరళా హన్మంతరెడ్డి,ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు లలితాసక్రూనాయక్ శిలాఫలకం వేయించారు. కాగా మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శిలాఫలకాన్ని ధ్వంసం చేసినట్లు సర్పంచ్ లలిత ఆరోపించారు. శిలాఫలకం ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

### అభివృద్ధి ని విస్మరించి కాంగ్రెస్ అరాచక చర్యలు : మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని విస్మరించి అరాచక చర్యలకు పాల్పడుతున్నందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. పార్వతీపురంలో కొత్త పంచాయతీ భవన శిలాఫలకాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ధ్వంసం చేయడంతో గ్రామానికి చేరుకుని భవనాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులు శిలాఫలకాన్ని ధ్వంసం చేసి అనైతికంగా వ్యవహరించిన ఘటనను తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆశ వర్కర్ సంకూరి వెంకటలక్ష్మి కాంగ్రెస్ నేత అంకతి సత్యం వేధింపులకు గురై ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన చోటు చేసుకున్న మరుసటి రోజునే స్థానిక కాంగ్రెస్ నేతలు శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ బొల్లం జయ మ్మ, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మండల పరిషత్ సలహాదారు బొల్లం రవియాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నిడదవోలు కృష్ణమూర్తి, నాయకులు మందలపు మురళి, మేరెడ్డి వెంకటరమణ, దరీబు లింగప్ప, మాచర్ల దాసు, బొల్లం సైదులు, నూనె ఉపేందర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## గురజాల పీహెచ్‌సీకి ఫర్నిచర్ బహూకరణ


శాలిగౌరారం : గురజాలలో పీహెచ్‌సీకి ఫర్నిచర్ బహుకరిస్తున్న దాతలు

శాలిగౌరారం, జనవరి 31: మండలంలోని గురజాల గ్రామానికి గత ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు చేసి నిర్మించింది. ఆ ఉప కేంద్రంలో రోగులకు ఫర్నిచర్ లేకపోవడంతో సర్పంచ్ గుండా శ్రీనివాస్, గ్రామస్తులు అదే గ్రామానికి చెందిన దివంగత గుండా లింగయ్య మనువళ్లను సంప్రదించారు. దాంతో వారు ముందుకు వచ్చి రూ.2.50లక్షలు వెచ్చించి బెడ్లు, వీల్ చైర్ తదితర ఫర్నిచర్‌ను కొనుగోలు చేసి బుధవారం పీ హెచ్‌సీకి అందజేశారు. ఈసందర్భంగా దాతలను, సర్పంచ్‌ను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శిల్ప, దాతలు జగిని రాంమూర్తి, లీలావతి, చంద్రశేఖర్, ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు, మాదవి, అనంతలక్ష్మి, సోమశేఖర్, విజయలక్ష్మి, ఉప సర్పంచ్ వెంకటయ్య, పొన్నెబోయిన వెంకన్న, కమలాకర్, మల్లయ్య, రాచకొండ గణేశ్ పాల్గొన్నారు.

## ‘ పంచాయతీల్లో ఎంపీటీసీలకు అధికారాలు ఇవ్వాలి ’

చిట్యాల, జనవరి 31 : గ్రామ పంచాయతీల్లో సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్నందున పంచాయతీల్లో ప్రత్యేకాధికారులుగా సంబంధిత ఎంపీటీసీలను నియమించాలని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీటీసీలకు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అవగాహన ఉండటంతోపాటు నేరుగా ప్రజలతో సంబంధాలు ఉంటాయని అందువల్ల వారు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించే ముందు ఆలోచించాలని కోరారు.

## మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికి కృషి

• ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మర్రిగూడ,జనవరి 31 :మోడల్ స్కూల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు .మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి 10వ తరగతి విద్యార్థుల కొరకు సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని కోరగా త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. అలాగే కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం బోధన సిబ్బంది పాఠశాలలో మౌలిక వసతులు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, మోడల్ స్కూల్ చైర్మన్ పందుల కృష్ణ గౌడ్,ప్రిన్సిపాల్ శివస్వరూపారాణి, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, నాయకులు మేకల జగన్ రెడ్డి, కళ్లెం జైపాల్ రెడ్డి,సిరిపంగి శ్రీను, ఎన్.బిచ్చునాయక్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి


గుర్రంపోడ్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

గుర్రంపోడ్, జనవరి 31: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జానారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందని అన్నారు.అంతకుముందు మండలంలోని తానేదార్‌పల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ గాలి సరితారవికుమార్ గౌడ్, ఎంపీటీసీ కుప్ప రాములు, సర్పంచ్ షేక్ మస్రత్‌సయ్యద్ మియా, నాయబ్ తాసీల్దార్ ఫరీదుద్దీన్, నాయకులు చనమళ్ల జగదీశ్వర్‌రెడ్డి,కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

## బీమాతో బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు భరోసా

• మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


నర్సమ్మ కుటుంబ సభ్యులకు చెక్కును అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, జనవరి 31 : బీఆర్ఎస్ సభ్యత్వం కలిగిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అందించే బీమా వారి కుటుంబాలకు భరోసా నిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కట్టంగూర్ మండలం గార్లబాయిగూడేనికి చెందిన పర్వతం నరసమ్మ ఇటీవల పాము కాటుతో మృతి చెందింది. ఆమెకు పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2 లక్షల బీమా మంజూరైంది. సంబంధిత చెక్కును నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆమె కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ తరాల బలరాం, గార్లబాయిగూడెం సర్పంచ్ బోడ సరితాయాదగిరి, మల్లారం సర్పంచ్ దాసరి సంజయ్, నాయకులు వంగూరి సైదులు, గాదపాక కన్నయ్య పాల్గొన్నారు.

### గుంటకండ్ల సత్తిరెడ్డికి నివాళి


సత్తిరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ నర్సిరెడ్డి, నాయకులు

కట్టంగూర్, జనవరి 31 : లోని కల్మెర మాజీ సర్పంచ్ గుంటకండ్ల సత్తిరెడ్డి 17వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సత్తిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ నాగోజు వెంకటాచారి, గుంటకండ్ల కమలమ్మ, గుంటకండ్ల మధుసూదన్‌రెడ్డి, తోటకూరి యాదయ్య పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న బాబురావు నాయక్


హాలియా, జనవరి 31: సంత్ సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు సెలవు దినంగా ప్రకటించాలని అల్‌ఇండియా బంజార సేవా సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావునాయక్ కోరారు. బుధవారం హాలియా ఆర్‌అండ్‌బీ వసతి గృహంలో జరిగిన గిరిజన సంఘ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాగార్జున సాగర్‌నియోజకవర్గంలో బంజార సేవా సంఘం నూతన గ్రామ, మండల కమిటీల ఏర్పాటులో గిరిజన సంఘ నాయకులంతా సహకరించాలని కోరారు. నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ బిక్షానాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అంగోతు భగవాన్‌నాయక్, భాస్కర్‌నాయక్, డాక్టర్ రవినాయక్,ధన్‌సింగ్‌నాయక్, రవినాయక్, సుక్రూనాయక్ ఉన్నారు.


## కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

చిట్యాల, జనవరి 31 : మండలంలోని కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన గుండ్రాంపల్లి పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్మినేడు, గుండ్రాంపల్లి పరిసర గ్రామాలలోని కెమికల్ కంపెనీల వల్ల ఆయా గ్రామాల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, మెడికల్ వ్యర్థాలను జాతీయ రహదారి వెంట పోయడం వల్ల జీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్, జిల్లా సత్యం, సీమ అంజయ్య, కేతరాజు అంజయ్య, బక్క పొశెట్టి, ఏర్పుల రాములు, జిల్లా లింగస్వామి పాల్గొన్నారు.

## సర్పంచులకు సన్మానం


నల్లగొండ రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులను సన్మానిస్తున్న జడ్పీటీసీ లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్, అధికారుల


మిర్యాలగూడ రూరల్ : మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి , విజయసింహారెడ్డి


చిట్యాల : వనిపాకల పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఎంపీటీసీ ఏళ్ల ప్రభావతి, పంచాయతీ కార్యదర్శి శారద

సర్పంచుల పదవీ కాలం బుధవారం ముగిసింది. దాంతో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులను స్థానిక ఎంపీడీఓ కార్యాలయాల్లో అభినందన, ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

డాక్యుమెంట్ పోయినది
మద్దిమడుగు సుధీర్ కుమార్ S/o. జోజయ్య, R/o. ఘనపురం స్టేజి, గ్రా|| అక్కంపల్లి (మం) పెద్ద అడిశర్లపల్లి నివాసికి చెందిన డాక్యుమెంట్ (No.20228/2019) SRO, దేవరకొండ అంగడిపేట నుండి కొండమల్లెపల్లికి బైక్ పైన ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్ర||8309522758.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |